సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 25 జూన్ 2024 పేజీలు 9

## సమాజహితానికి అక్షరాన్ని

# అంకితం చేసిన రామోజీరావు

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- కమ్మ సంఘం ఆధ్వర్యంలో రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు దివ్య సంస్మరణ సభ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సమాజహితం కోసం అక్షరాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.సోమవారం మదీనాగూడ లోని జివిస్ఏం మాల్ లోని మధుర బంకేట్ హాల్ లో పటాన్ చెరువు ,శేరిలింగంపల్లి, మియాపూర్, బీహెచ్ఈఎల్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు దివ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ఆయన చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాల కోసం ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాన్ని నిర్భయంగా రాసిన వ్యక్తి రామోజీరావు అని కీర్తించారు. సమాజంలో జరిగే అన్యాయాలను ఎలుగెత్తి చాటిన ధైర్యశాలి అని కొనియాడారు.సామాన్యుడిగా పుట్టి అసమాన్యుడిగా ఎదగాలంటే, మన లక్ష్య సాధనకు కృషిచేస్తేనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈనాడు సంస్థల్లో పని చేసే ప్రతి ఉద్యోగి కూడా ఒక నిబద్ధతతో పనిచేస్తారని, దానికి రామోజీరావు జీవితమే మార్గనిర్దేశమని పేర్కొన్నారు. ఆయన చివరి నిమిషం వరకు శ్రమలోనే మిగతా 2లో

## వేగం ముఖ్యం కాదు...

# దిశ ముఖ్యం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; జి. శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో తపస్య జూనియర్ కాలేజ్, ఖిల్వత్ విద్యార్థులకు మరియు వారి సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లో 2023లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు 523,382 కేసులు బుక్ అయ్యాయి. 2022తో పోలిస్తే ఈ సంఖ్య 86% పెరుగుదలను సూచిస్తుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 5000 వరకు జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడుపుతూ అనేక నేరాలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. మిగతా 2లో



## బోనాల పండుగ నిధులకు

# దరఖాస్తు చేసుకోండి

### ఎమ్మెల్యే కే.పి.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేవాలయాల నిర్వాహకులు మిగతా 2లో

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆర్జీలను

# స్వీకరించిన కలెక్టర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రజావాణి,ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కారం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవార ం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 76 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు సమర్పించిన దరఖాస్తులు,ప్రజా దర్బార్,మిస్లేనియస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని,కలెక్టరేట్లో చెత్త,చెదారం లేకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా నిర్వహణ బాగుండాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,జిల్లా అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియా ఆసుపత్రిలో డాక్టర్ల సమ్మె వల్ల రోగులకు అందించే
# వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేవు-డా.బి. నాగేందర్









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఓవైపు వర్షాకాలం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వైద్యంకోసం రోగులు తరలిరావడంతో ఉస్మానియా ఆసుపత్రి రోగులతో,వారి కుటుంబీకులతో క్రిక్కిరిసిపోయింది. దీనికితోడు జూనియర్ డాక్టర్లుకూడ తమ న్యాయమైన డిమాండ్లను తీర్చడంలేనందున డాక్టర్లు సమ్మెకు పిలుపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా పలువురు ఆర్.ఎం.ఓ.లతో,వివిధ డిపార్టుమెంట్ల ప్రొఫెసర్లతో ఉస్మానియా ఆసుపత్రిలోగల ఔట్ పేషంట్ విభాగాలు,వివిధ పరీక్ష విభాగాలను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కిందిస్థాయి ఉద్యోగులను వార్నింగ్‌కూడ ఇచ్చారు. వైద్యంకోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో ఏమాత్రం ఏవరుకూడా నిర్లక్ష్యంగా వ్యవహారించరా దని, అందరుకల్సి కట్టుగా సమిష్టి కృషితో రోగులకు మరింత మెరుగైన సేవలు అందించి,ఆసుపత్రి ప్రతిష్టను,రాష్ట్ర ప్రభుత్వం పేరు,ప్రతిష్టలను మరింత పెంచేందుకు కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఏ ఒక్కరుకూడా నిర్లక్ష్యంగా వ్యవహారించిన వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా డా. బి. నాగేందర్ వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వారందరితో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించికూడ అడిగితెలుసుకున్నారు. జూనియర్ డాక్టర్లవల్ల రోగులకు అందించే వైద్య సేవల్లో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని,విధుల్లో ఉన్నవారందరు సమిష్టిగా తమకు అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించి,రోగులనుంచి దీవెనలు అందుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా ఓ.పి.లోని అన్ని విభాగాలు,ఎక్స్ రే,అత్యవసర చికిత్స కేంద్రం, డయాగ్నోస్టిక్, ల్యాబ్ విభాగాలను, ఇన్ పేషంట్ విభాగాలను,ఆపరేషన్ థియేటర్లను కూడ పూర్తిగా పర్యవేక్షించి, అన్ని డిపార్టుమెంట్ల ఫ్యాకల్టీ డాక్టర్లను,సీనియర్ రెసిడెంట్‌లు,ఇతర డిపార్టుమెంట్ల వారినికూడ అప్రమత్తంచేసి,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అందరిని కోరారు. సోమవారం ఆసుపత్రికి 3392 మంది ఓట్ పేషంట్లు రాగా, ఇన్ పేషంట్లుగా 122 మంది,ఏలక్టివ్ సర్జరీలు145 ఉన్నాయి.

## గోషామహల్ నియోజకవర్గంలో బోనాల ఉత్సవాల నిర్వహణపై వివిధ అధికారులతో సమీక్షా సమావేశం




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్‌ః గోషామహల్ నియోజకవర్గంలో జూలై మాసంలో జరిగే బోనాల ఉత్సవాలను విజయవంతం చేసే విషయంపై సోమవారం గోషామహల్ హిందీనగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్,కార్పొరేటర్లు రాకేష్ జైస్వాల్,సురేఖ ఓంప్రకాష్,లాల్‌సింగ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ప్రధానంగా విద్యుత్ సరఫరా,వీధి దీపాలు నిర్వహణ,ఇంజినీరింగ్ పనులు,సివరేజీ,సానిటేషన్,డెబ్రీస్,ట్రీ కట్టింగ్,వర్షపు నీరు,ప్యాచ్ వర్క్స్,భద్రత ప్రమాణాలు,ట్రాఫిక్ సమస్యలు వంటి సమస్యలపై ప్రధానంగా సంబంధిత అధికారులతో చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,బల్దియా గోషామహల్ సర్కిల్ డి.ఎం.సి. ఎస్. విద్యాధర్,గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి,అబిడ్స్ డివిజన్ ఏ.సి.పి. ఏ. చంద్రశేఖర్,బల్దియా డిప్యూటీ ఇంజినీర్ ఎం. నాగమణి,అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌రెడ్డి,దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బి. సురేఖ,డి.ఈ. నెహ్రూ నాయక్,ట్రాన్స్‌కో తరపున దిలీప్‌తో జల మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్‌నగర్ మండల పరిధిలో బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్‌ః ఆసిఫ్‌నగర్ మండల పరిధిలో రాబోవు బోనాల ఉత్సవాలకోసం సంబంధిత శాఖల అధికారులతో తగిన ఏర్పాట్లకు సంబంధించి కో-ఆర్డినేషన్ మీటింగ్ సోమవారం రాంసింగ్‌పురా గిర్మాపల్లిలోని ఏస్.డి.ఏ.ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్,మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,దేవాదాయ శాఖ అధికారులు,బల్దియా,పోలీస్,జలమండలి,ట్రాన్స్‌కో,దేవాదాయ శాఖ అధికారులు, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా విద్యుత్ సరఫరా,వీధి దీపాలు నిర్వహణ,ఇంజినీరింగ్ పనులు,సివరేజీ,సానిటేషన్,డెబ్రీస్,ట్రీ కట్టింగ్,వర్షపు నీరు,ప్యాచ్ వర్క్స్,భద్రత ప్రమాణాలు,ట్రాఫిక్ సమస్యలు వంటి సమస్యలపై ప్రధానంగా సంబంధిత అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో అమ్మవారి ఆలయాల నిర్వహకులు,ఆలయ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి ని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నివాసంలో కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుగా జగదీశ్వర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలువుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,ఆరోగ్యకరమైన జీవితంతో,నీ ప్రతి అడుగు ప్రజలకు మంచి జరిగేలా,నియోజకవర్గ అభివృఎద్ధికి కృఎషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ కి సూచించారు.



కాప్రా,మేజర్ న్యూస్.. చర్లపల్లి శ్రీ విఘ్నేశ్వర డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ను కలిసి మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరెంటు, లిఫ్ట్, వాటర్ ఎలక్ట్రిసిటీ చుట్టూ ఫెన్సింగ్ వంటి సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. వెంటనే కార్పొరేటర్ స్పందించి డబల్ బెడ్ రూమ్ ఏ ఈ తో మాట్లాడారు. అన్ని విభాగాల అధికారుల తో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ హిమబిందు, జాయింట్ సెక్రటరీ మధు, ట్రెజరర్ సయ్యద్ జహంగీర్ పాష, ఆర్గనైజర్ మహేష్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వేగం ముఖ్యం కాదు... దిశ ముఖ్యం

**మొదటి పేజి తరువాయి :**ప్రతి వాహనానికి నంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని, లేనియెడల .80 (ఎ) 177 ఎంవీ ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు .ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్ , రాంగ్ రూట్ , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారు అని అన్నారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని చెప్పారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడే ఆయుధం అని అన్నారు. 2023 నాటికి హైదరాబాద్లో దాదాపు 56.9 లక్షల ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, అందులో 18 లక్షల మందికి పైగా హెల్మెట్ ధరించలేదని తెలిపారు. ఎల్లప్పుడూ పూర్తి ముఖం గల హెల్మెట్ని కొనుగోలు చేయండి, ఎందుకంటే ఇది మీ మొత్తం ముఖాన్ని కవర్ చేస్తుంది మరియు మొత్తం భద్రతను అందిస్తుంది. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. చాలా మంది యువత అతి వేగంతో వాహనాలు నడువుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృఎషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకోవాలి అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమములో సుమారు 250 మంది విద్యార్థులు మరియు కాలేజీ ప్రిన్సిపాల్ తబస్సుమ్ ఫాతిమా, వైస్ ప్రిన్సిపాల్- సిద్దు వారి సిబ్బంది మరియు ఫలక్నుమా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రఘునాథ్, మహమ్మద్ అయాన్-పీసీ శ్రీ.కృఎష్ణ, అధికారి (టి.టి.ఐ బేగంపేట) హీరో మోటార్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## బోనాల పండుగ నిధులకు దరఖాస్తు చేసుకోండి

**మొదటి పేజి తరువాయి :**

పొందడానికి దరఖాస్తు చేసుకోవలని సోమవారం ఎమ్మెల్యే కే.పి.వివేకానంద పిలువునిచ్చారు. సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో భక్తితో, వైభవంగా జరువుకోనే బోనాల పండుగ సంబురాలను నిర్వహించకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గుడికి నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. దీని కోసం అర్హులైన అమ్మ వారి ఆలయ కమిటీలు తమ కమిటీ లెటర్ ప్యాడ్, బ్యాంకు అకౌంట్ కాపి, కమిటీ సభ్యుల ఆధారు కార్డు కాపి, 3 ఆలయ ఫొటోల్ తో తన కార్యాలయంలో ఈ నెల 30-06-2024 తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

## సమాజహితానికి అక్షరాన్ని
# అంకితం చేసిన రామోజీరావు

**మొదటి పేజి తరువాయి :**తమకు విశ్రాంతి అనే నినాదంతో పనిచేశారన్నారు. పనిని కష్టంతో కాకుండా ఇష్టంతో చేస్తే వచ్చే ఫలితాలు కూడా తీయని ఫలాలను ఇస్తాయని రామోజీరావు నమ్ముతారన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పఠాన్ చెరువు కమ్మసంఘం అధ్యక్షులు తాళ్లూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లి వెంకటేశ్వర రావు, కోశాధికారి పాపారావు , విజేత సూపర్ మార్కెట్ ఎండి జగన్మోహన్ రావు , సుబ్బారావు, అడపా రామారావు, రాఘవేందర్రావు, నరేంద్ర ప్రసాద్ , సూర్యనారాయణ,ప్రసాద్, మండవ వేణు, బాలకృఎష్ణ ,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలమండి డివిజన్‌లో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్‌న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధి మేడిబావిలోని ఇంటి నం. 12-10-587/67/ పరిమితులను మించి అక్రమ నిర్మాణం. కొనగిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో సోమవారం రోజున పట్టాణ ప్రణాళిక విభాగం అధికారులు రజిత,సెక్షన్ అధికారి రజిత , అధికారులు ప్రకాష్ ,మౌనిక ,చైన్ మెన్లు,ఆంజనేయులు, నాగయ్య ,టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి నిర్మాణాన్ని కూల్చివేశారు ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి రజిత మాట్లాడుతూ ఎవరన్నా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఫిర్యాదులు వస్తే నిర్మాణాలను కూల్చి వేస్తామని హెచ్చరించారు.

# తెలంగాణలో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభం

▶▶ మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన జెనెక్స్ అమర్ ▶▶ తెలుగు రాష్ట్రాల్లో తేదేపా బలోపేతానికి కృషి చేస్తాం ▶▶ చంద్రబాబు స్ఫూర్తిగా సిబిఎన్ ఫోరమ్ కొనసాగుతుంది





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన అన్న క్యాంటీన్ తెలంగాణలోని హైదరాబాద్ లో ఏర్పాటైంది. సి.బి.యన్. ఫోరం ఫౌండర్, ప్రధాన కార్యదర్శి జెనెక్స్ సంస్థ అధినేత జెనెక్స్ అమర్ మాదాపూర్‌లోని 100 ఫీట్ ఎక్స్ రోడ్స్ లో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో అన్న క్యాంటీన్‌ను జెనెక్స్ అమర్ పలువురు ప్రముకులతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జెనెక్స్ అమర్ మాట్లడారు. పేదల ఆకలి తీర్చాలని...ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు నిరుపేదల ఆకలి తీర్చి రాష్ట్ర ప్రజల ఆదరణ పొందాయన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీకి పేరొస్తుందనే కడుపు మంటతో పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసేసిందని ఆరోపించారు. చంద్రబాబు స్ఫూర్తితో తనకు జన్మనిచ్చిన తెలంగాణలో సైతం ఆకలిదప్పులతో ఏ ఒక్కరూ బాధపడకూడదనే బృహత్తర లక్ష్యంతో తాను తన వంతుగా అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశానన్నారు. జూలై మొదటి వారం నుండి క్యాంటిన్ కార్యకలాపాలు అందుబాటులోకి వస్తాయన్నారు.
తెలుగుదేశం అధినేత చంద్రబాబును అప్పటి వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం తదనంతర పరిణామాల్లో భాగంగా గత నవంబరులో ఊపిరిపోసుకున్న సిబిఎన్ ఫోరమ్ ఇక ముందు కూడా పలు సేవా కార్యక్రమాలతో ముందుంటుందని ఫోరమ్ వ్యవస్థాపక జనరల్ సెక్రటరీ జెనెక్స్ అమర్ స్పష్టం చేశారు. పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలంటే చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రి చేయడం తప్ప మరో మార్గం లేదని నిర్ణయించుకుని మరో చంద్రబాబు అభిమాని సుమిత అధ్యక్షురాలుగా, తాను వ్యవస్థాపక జనరల్ సెక్రటరీలుగా వ్యవహరిస్తూ ఓ స్వచ్ఛంద సంస్థగా సిబిఎన్ ఫోరమ్ కు రూపకల్పన చేశామన్నారు. అనంతరం ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించామన్నారు. ఎన్నికల్లో వైకాపాకు పూర్తి పట్టున్న 36 రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో కేవలం ఒక్కటి మాత్రమే తేదేపా గెలువగా, తాము వాటినే ఎంచుకుని పట్టుదలగా పనిచేసి వాటిలో 32 నియోజకవర్గాల్లో తేదేపా గెలుపునకు దోహదం చేశామన్నారు. ఈ నేపథ్యంలో వారి విజయం పట్ల అభినందన పూర్వకంగా ఆ 32 నియోజకవర్గాల్లో విజేతలైన తెలుగు దేశం ఎమ్మెల్యేలను జులైలో విజయవాడలో ఒకే వేదిక మీద తాము సన్మానిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ, ఎన్టీయార్, చంద్రబాబుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఫోరమ్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు అనంతరం అమర్ తోపాటు పలువురు అతిధులు కలిసి కేక్ చేశారు.

## శానిటేషన్ సమస్యకు ప్రత్యేక ప్రణాళిక

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న శానిటేషన్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు, సోమవారం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్, విరాట్ నగర్ ,వెంకట్ సాయి కాలని ,డి ఆర్ డి ఎల్ రోడ్ లో శానిటైజేషన్ డిఈ వెంకటేశ్వర్లతో కలిసి కార్పొరేటర్ సుజాత నాయక్ పర్యటించి పలు సమస్యలపై చర్చించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోను ఉపయోగించుకోవాలని చెత్తను రోడ్లపై పడ వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటైజేషన్ సిబ్బంది నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్లో బోయిన్పల్లి కి చెందిన శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ బోయిన్పల్లి వారి సౌజన్యం లో హెల్త్ క్యాంప్ ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్లోని ప్రతి బస్తీలో వారం పది రోజులకు ఒకసారి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన బిపి షుగర్ థైరాయిడ్ కంటి సమస్యలని చెక్ చేయించి మరొక అవసరమైతే రుచికిత కూడా చేపించే ఏర్పాట్లు చేయించడం జరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ప్రజలను కోరారు
ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హాస్పిటల్ ప్రతినిధి సునీల్, శశి, బాగయ్య, సురేందర్ నాయుడు, సలావుద్దీన్, బాలమణి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు లు ఆయనకు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరాణిక రంగస్థల పద్యాల పోటీలు

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాలలకు ,యువతీయువకులకు పౌరాణిక రంగస్థల పద్యాల పోటీలను చిమ్మపూడి ఫౌండేషన్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీరా మమూర్తి చిమ్మపూడి ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. 8,9, 10విద్యార్థులు -జీనియర్ కేటగిరి- ఇంటర్ డిగ్రీ, బీటెక్ ,ఎంబీఏ,ఎంసీఏ-సీనియర్ కేటగిరీల్లో పోటీలు ఉంటాయన్నారు.తెలంగాణలోని యువతీయువకులకు మాత్రమే ఈ పోటీ వర్తిస్తుందన్నారు.జూలై 2లోగా అభ్యర్థులు తమ వివరాలను పంపి ఉచితంగా ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. 97041 77270 నెంబర్‌కు మరిన్నివివరాలకై సంప్రదించాలని చిమ్మపూడి ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

## లక్ష్మీసామ్రాజ్యంకు అభినందన



నార్త్‌అమెరికా లాస్ వేగాస్ లో నర్రాలక్ష్మీ సామ్రాజ్యం ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ లో గోల్డ్ మెడల్ సాధించారు.ఆంధ్ర సీఎం నారాచంద్రబాబు నాయుడు అభినందించారు. మంత్రి నారా లోకేశ్,కేంద్రమంత్రి పి.చంద్రశేఖర్‌లను కూడా కలిసారు.

-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## జానపదమ్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారత్ వికాస్ పరిషత్ సౌజన్యంతో ,శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ యువ కళా వాహిని ఆధ్వర్యంలో జానపద ప్రదర్శన కార్యక్రమం భారత్ వికాస్ పరిషత్‌లో ఘనంగా జరిగింది.యువకళావాహిని అద్యక్షులు లంక లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కవి విశ్లేషకులు పి.ఎన్ మూర్తి ముఖ్య అతిధిగా విచేయగా ,ప్రముఖ కథక్ గురువు అంజుబాబు,ప్రముఖ కూచిపూడి కళా కారిణి డా.అనురాధ,సినీ నటి గాయత్రి భార్గవి లు అతిధులుగా విచ్చేసి కళా కారులను సత్కరించారు.

## సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో జిహెచ్ఎంసి వార్డ్ ఆఫీసులో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వచ్చే వర్షాకాలం లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. అదేవిధంగా మంజూరైన రోడ్లు సివరేజ్ లైన్స్ వీలైనంత త్వరలో కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లో వార్డ్ ఆఫీసర్ వాహిద్ అలీ, ఏఈ ఆశ , హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ ప్రియాంక, సి ఓ సుజాత, ఎస్ఆర్పి వినాయకాంత్, హార్టికల్చర్ సూపర్వైజర్ దివ్య , వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎంటమాలజీ సూపర్వైజర్ నరేష్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్మెన్ భద్రయ్య పాల్గొన్నారు.

# ఘనంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు





మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం నల్లగండ్లలోని ఆయన నివాసంలో నాయకుల, కార్యకర్తల మధ్య ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరువుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు,నాయకులురక్తదాన శిబిరాలు,మెడికల్ క్యాంపులు,విద్యార్థులకు నోటు వుస్తకాలు, అనాథఆశ్రయాల్లో పండ్ల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించారు .. ఈ సందర్భంగా ఆయనకు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్,కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,మాజీ కార్పొరేటర్లు అశోక్ గౌడ్,భాను ప్రసాద్,నియోజకవర్గ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ శ్రీ కృఎష్ణ యూత్,జగదీశ్ యువ సంఘటన సభ్యులు,కార్యకర్తలు పాటు వందలాది మంది అభిమానులు జన్మదిన వేడుకల్లో పాల్గొని జగదీశ్వర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భూ రిజిస్ట్రేషన్ సేవలను ఆల్వాల్ సర్కిల్ ప్రజలకు అందుబాటులోకీ తేవాలి

## స్థానిక మౌలిక సదుపాయాలను, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యం.

## వినతిపత్రాలను అందజేసిన సంఘ నాయకులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వల్లభనేని నగర్ లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సేవలను ఆల్వాల్ సర్కిల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ ఆల్వాల్ బీజేపీ నాయకులు ఆల్వాల్ డి. సి.కి సోమవారం డి. వెంకటేష్ ఆధ్వర్యంలో లో ఆయన కార్యాలయంలో వినతిపత్రాలను అందజేశారు. ఆల్వాల్ సర్కిల్ కు 13 కిలోమీటర్ ల దూరంలో వల్లబ్ నగర్లో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ను ఆల్వాల్ సర్కిల్ లోని ఏదైనా వ్వార్డ్ కార్యాలయం లోగాని,వల్ల ఆల్వాల్ సర్కిల్ పరిధి లో ఉన్న భూ యజమానులు, ఇటు యజమానులు, ఇతర సంఘాలు కో –ఆపరేటివ్ సొసైటీ వారికి అమ్ముడు కొనుడు వ్యవహారాలు, ఫర్మ్, రిజిస్ట్రేషన్ లాంటి రిగిస్ట్రేషన్లు చేసుకోవాలనుకునేవారికి ఎంతో అసౌకర్యాంగా ఉంది అని, అది కాకుండా అల్వాల్ చుట్టుప్రక్కల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో ఉన్న ఒక్క సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అందుబాటులో లేకపోవడం ఈ ప్రాంతం వాసులు అనేక ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు.అన్నారు. అక్వాల్ సర్కిల్ ప్రజలకు రిగిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనె లక్ష్యం తో వినతి పత్రాలా ద్వారా జిల్లాజాయింట్ కలెక్టర్ డి. విజయందర్ రెడ్డి మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ అధికారి సంతోష్ రెడ్డి, తెలంగాణ స్టాంప్స్ రుజిస్ట్రేషన్ కమిషనర్, ఐ జి., రాహుల్ బొజ్జ, ఆల్వాల్ సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి లకు విజ్ఞాపన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటేష్, మల్లికార్జున్ గౌడ్, మల్లికార్జున్ యాదవ్, మోయ్యి సుజాత, పద్మిని, అజత్ సాయి, జి. ఆనంద్, రమేష్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితుడి కుమార్తె దివ్యకు ఆపన్నహస్తం అందించిన టిఎన్జి.ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తన బాల్య స్నేహితుడు ఆకస్మాత్తుగా మృతి చెందడం,స్నేహితుడి భార్యకూడ మృతి చెందడంతో,వారి కూతురు అయిన దివ్యకు ఏ దిక్కు లేకపోవడంతో,అందుకు టి.ఎన్.జి.ఓ.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ముజీబ్హుస్సేనీ తాను ఉన్నానని, తన బాల్య స్నేహితుడి కూతురు ఏ దిక్కు లేకుండా ఉండదు. ఆమెకు తమ కుటుంబం అంతా పూర్తిగా అండగా నిలుస్తుందని,ఆమె ఉన్నత చదువులు, ఆలనా,పాలనలతోపాటు, ఆమెకు వివాహం చేసే బాధ్యతనుకూడ తామే తీసుకుంటామని ముజీబ్హుస్సేనీ ముందుకు వచ్చారు. డా. ఎస్. ముజీబ్హుస్సేనీ బాల్య స్నేహితుడైన రఘు గత రెండు సంవత్సరాల క్రితం మరణించాడు. అదేవిధంగా గత ఏడాది అతని భార్యకూడా మృతి చెందిందని, వారి ఒకే ఒక్క కూతురు దివ్య ఉంది,తల్లిదండ్రులను కోల్పోయిన దుఃఖంలో ఉన్న దివ్యకు ఏ దిక్కు లేకుండా పోయింది. రఘు కుటుంబానికి జరిగిన సంఘటనను తెలుసుకున్న ముజీబ్హుస్సేనీ వెంటనే తన బాల్య స్నేహితుడి కుమార్తె ఏ దిక్కు లేకుండా ఉండేందుకు ఏమాత్రం వీలులేదంటూ ఒక్కసారి స్పందించి, సోమవారం నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా యూనియన్ కార్యాలయంలో దివ్యకు తమ కుటుంబ సభ్యులందరు పూర్తి బాధ్యతను తీసుకుంటారని ఆమెకు కొండంత ధైర్యాన్ని నూరిపోశారు. అంతేగాక వెంటనే ఓవైసీ కాలేజీలో చదువుతున్న దివ్య రెండో సెమిస్టర్ ఫీజుకు సంబంధించిన రూ.35వేల చెక్కును అందజేసి,మానవత్వాన్ని చాటిచెప్పారు. తాను చేపట్టే సామాజీక సేవ కార్యక్రమాల్లో కుల,మతాలకు అతీతంగా తన తల్లిదండ్రుల తరపున కష్టాల్లోనున్న వారికి అండగా నిలిచి, తనవంతు బాధ్యతగా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు తాను ఏప్పటికి ముందుంటానని,మానవ సేవే మాధవ సేవగా భావించి,ప్రతి ఒక్కరు తమలో సేవా గుణాన్ని అలవర్చుకుని మానవత్వాన్ని చాటిచెప్పాలని డా. ఎస్. ముజీబ్హుస్సేనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్కుమార్తపాటు కేంద్ర సంఘం,జిల్లా సంఘం కార్యవర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టియుసి రాము గౌడ్ ప్యానెల్ ఘనవిజయం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్, సారెగూడెంలో గల ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీలో సోమవారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్మిక విభాగం (బిఆర్ఎస్ కె.వి) అభ్యర్థి కె.మల్లేష్ పై ఐఎన్టీయూసి తరవున అధ్యక్షుడిగా ఫోటి చేసిన ఎం.రాము గౌడ్ ఘన విజయం సాధించారు. రాము గౌడ్ తో పాటు ఆయన ప్యానెల్ మొత్తం ఘనవిజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కంపెనీ సలహాదారులుగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శంకర్ తో పాటు పలువురు సభ్యులుగా రాము గౌడ్ ప్యానెల్ నుండి ఘన విజయాన్ని అందుకున్నారు. తమ విజయానికి కృఎషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డికి, కంపెనీ ఉద్యోగులకు, గ్రామ పెద్దలందరికీ రాము గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఘన విజయం సాధించిన రాము గౌడ్ ప్యానల్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సదానందం, గ్రామ పెద్దలు, కంపెనీ ఉద్యోగులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రుచికి, శుభ్రతకు మారుపేరు ఆల్ఫా హోటల్




డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; 75 ఏళ్లుగా ప్రఖ్యాతి గాంచిన ఆల్ఫా హోటల్ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు భోజన వసతి కల్పిస్తోందని, నాణ్యత లేని అపరిశుభ్రమైన ఆహారాన్ని ఎప్పుడూ అందించలేదని వారు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు మినార్ సమస్యలను హైలైట్ చేశారు, వీటిని సరిదిద్దడానికి, అవసరమైన మార్పులు చేస్తామని యాజమాన్యం తెలిపింది. హోటల్ మేనేజ్మెంట్ ప్రకారం, ఫుడ్ సేఫ్టీ అధికారులు బహిరంగ ప్రదేశాలను జాగ్రత్తగా పరిశీలించాలని, తయారుచేసే ప్రక్రియలో బేకరీ ఫుడ్ ఐటమ్స్ కవర్ చేయాలని, బేకరీ ఫుడ్స్పై లేబుల్స్, తేదీలను ముద్రించాలని సూచించారని చెప్పారు. పత్రికలు, న్యూస్ ఛానల్స్ యాజమాన్యం, అలాగే పాచిపోయిన మాంసం వాడుతున్నారని కథనాలు రాసిన సోషల్ మీడియా రిపోర్టర్లందరూ వాస్తవ వాస్తవాలను గమనించాలని, నష్టం కలిగించే వార్తా కథనాలను సరిదిద్దాలని వారు అభ్యర్థించారు.

## పారిశుద్ధ్య మహిళలకు నైట్ డ్యూటీలు వేయడం తక్షణమే ఆపాలి ఏఐటియుసి



కొంపల్లి మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య పనులు చేపట్టే మహిళలకు నైట్ డ్యూటీలు వేయడం తక్షణమే ఆపాలని, లేనిపక్షంలో కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏఐటియుసి సభ్యులు హెచ్చరించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్, గాజులరామారం సర్కిల్ నందు పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న మహిళలకు చెత్త పాయింట్స్ వద్ద నైట్ డ్యూటీలు వేయడం సరికాదని, తక్షణమే నైట్ డ్యూటీలు ఆపాలని ఏఐటియుసి తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ ని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైట్ డ్యూటీలు ఆపనిపక్షంలో పెద్ద ఎత్తున మహిళా కార్మికులతో మున్సిపల్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం, మున్సిపల్ సంగం జిల్లా అధ్యక్షులు డి రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాసులు, ఏఐటియుసి మండల అధ్యక్షులు వి హరినాథరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేషన్ మేనేజర్ చంద్ర ప్రకాష్కు వినతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో నిర్వహించిన ప్రజావాణిలో ఏఐటియుసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల సమస్యలపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చంద్ర ప్రకాష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అనేక సమస్యలు వున్నాయని, గత వారం రోజుల కిందట గ్రేటర్ హైదరాబాద్లో జరిగిన సంఘటనలు అందరం చూశామని వారిని పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ లో కొంత అవినీతి జరుగుతున్నట్లు తమ దృఎష్టికి వచ్చిందని, అలాగే వారి సెలవు దినాల పైన చర్చ జరిగిందని అన్నారు. వర్షకాలం వచ్చిన కార్మికులకు ఉద్యోగులకు రేయిన్ కోర్ట్ ఇవ్వలేదని గుర్తు చేశారు. వెంటనే కార్మికులకు కావాల్సిన రేయిన్ కోర్టులు, నూనె డబ్బాలు, చెప్పులు, సబ్బులు, గ్లౌజులు, టార్చ్ లైటూలు, తదితర సామాగ్రితో ఒక కిట్టు ఏర్పాటు చేసి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఐటియుసి అధ్యక్షులు ఆశీ యాదయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది : బండి రమేష్

▶▶ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. శేరి సతీష్ రెడ్డి ▶▶ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

▶▶ రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు ▶▶ కూకట్‌పల్లి రైతు బజార్‌లో హర్షం వ్యక్తం చేసిన రైతులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ అన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కూకట్ పల్లి రైతు బజార్ లో పాలాభిషేకం చేశారు.గత ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రైతు బజార్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సురిస్థిరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తితే ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు తరచు విమర్శలు చేస్తూ ప్రజలకు దూరమవుతున్నారని ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, రజితమ్మ, జోజమ్మ ,మేకల మైకల్, సంజీవరావు, బాబ్జి కుమార్, రేష్మ బి బ్లాక్ అధ్యక్షురాలు, నాగమల్లేశ్వరరావు, రవికుమార్, నలిని కాంత్, శివ చౌదరి , రాజేందర్, అబ్దుల్ బాకీ, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, బండి సుధా, క్రిస్టఫర్, లుంగీ రాజు, శైలేష్ యాదవ్, రాజేష్ గౌడ్, అక్బర్,వెంకటేశ్వరరావు, సుందరి, రేణుక, రమ్య, పద్మావతి, నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఐదు రోజులపాటు జరిగే సహజ యోగ మహోత్సవ కార్యక్రమాలకు తరలి రండి

▶▶ ఈనెల 26 నుంచి 30 వరకు సహజ యోగ మహోత్సవం ▶▶ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ




హిమాయత్ నగర్,ప్ మేజర్ న్యూస్ : దైనందిన జీవితంలో మనిషి ఎదుర్కొంటున్న శారీరక, మానసిక, భావోద్వేగ సమస్యల పరిష్కారానికి, ఆధ్యాత్మిక సంతృప్తిని పొందేందుకు సహజ యోగ సాధన ఉపయోగపడుతుందని సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇతర సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు.. పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి స్థాపించిన సహజ యోగ సుమారు 170 దేశాలలో వ్యాపించి సహజ యోగ ధ్యాన కేంద్రాలను స్థాపించబడ్డాయని తెలిపారు. ఈనెల 26 నుండి 30 వరకు ఐదు రోజులపాటు " హైదరాబాద్ రియలైజేషన్ టూర్ " పేరిట కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని అన్నారు. వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన దాదాపు 500 మంది ప్రతినిధులు ఈ యోగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు సహజ యోగ పరిచయ కార్యక్రమాలు మరియు స్ట్రెస్ మేనేజ్మెంట్ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. వీటిని వివిధ కళాశాలలు ,పాఠశాలల్లో చేపట్టనున్నట్లు వెల్లడించారు. సాయంత్రం మెగా సహజ యోగ పరిచయ మరియు సంగీత కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. 28న సరూర్నగర్ ఇండోర్ స్టేడియం, 29న నిజాం కాలేజ్ గ్రౌండ్, 30న చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు హైదరాబాద్ మరియు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సహజ యోగ కార్యక్రమాలలో పాల్గొని ప్రయోజనాలను ఆస్వాదించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఉచితంగా ఇటువంటి రుసుము లేకుండా తాము ఈ యోగా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రియలైజేషన్ టూర్ కి సంబంధించిన బ్రోచర్ని మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. మరిన్ని వివరాల కొరకు 8 9 8 8982200 ను సంప్రదించాలని కోరారు.

## నృత్యగురువు 'విజయమాధవి కిశోర్'కు అభినందన...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః విజయమాధవి కిశోర్ (వ్యవస్థాపక అధ్యక్షులు విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ)ని హీరో సుమన్ అభినందించారు. సంప్రదాయ నృత్యాలకు బాలలకు ఓ వేదికనిచ్చి ప్రోత్సహిస్తున్న విజయమాధవిని ఆయన ప్రశంసించారు. బాలల్లోని, యువ నృత్యకారుల ప్రతిభను గుర్తించి స్ఫూర్తిగా నిలుస్తున్న విజయమాధవిని సుమాన్ ప్రశంసల జల్లు కురిపించారు. సిద్ధార్థ్‌రాజ్, శశికాంత్, ముంతాజ్, అనుప్రసాద్, డా.విమల నీలం, పి.హర్షిత నాగిని, మిద్దె కిరణ్మయి, లక్ష్మీసుధా, అగ్గినాగేశ్, కే.మల్లికార్జున్,అను,మీనా కులకర్ణి,వారణాసి లక్ష్మి,బి.రాధిక,ఏ.ఆశ్రిత యార్విక సృజన,కనకదుర్గ, తాళ్ళపల్లి ప్రవల్లిక, శిరీషాపోలవరపు అతిథులుగా హాజరయ్యారు.నృత్యగురువుల శిష్యబృందం చేసిన సంప్రదాయ నృత్యాలు విశేషంగా అలరించాయి.బిర్లాప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో తెలంగాణఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీని ఘనంగా నిర్వహించింది.బాలలు ఎంతో ఉత్సాహంతో తన ప్రతిభను ప్రదర్శించారు. నృత్యోత్సవం ఘనంగా జరగడంతో నిర్వాహకురాలు విజయమాధవి సంతోషం వ్యక్తం చేసారు.

## జగదీశ్వర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాషిపాక యాదగిరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు భాషిపాక యాదగిరి పూలవకే అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాన్ వెంకట్, యాకయ్య, శ్రీనివాస్, మహిళా నాయకురాలు సురేఖ, శాంతమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## నాయిబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ స్థలంపై వివాదం



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయిబ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మణానికి ప్రభుత్వం కేటాయించిన 120 గజాల స్థలంపై ఇప్పుడు వివాదం చోటుచేసుకుంది. ఈ మేరకు సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల విజ్ఞప్తి మేరకు డివిజన్ పరిధిలోని ఆరోగ్యనగర్‌లో గల సర్వే నంబర్ 126లో ఉన్న 120 గజాల ప్రభుత్వ స్థలాన్ని గత సంవత్సరం జూలైలో రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారలు, కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సమక్షంలోఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నాయిబ్రాహ్మణ సంఘమునకు కేటాయిస్తు శంకుస్థాపన చేసి ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రతిపాదనలు, శాఖా పరమైన అనుమతుల కోసం చర్యలు ప్రారంభించారు. ఈ స్థలాన్ని తమ ఖర్చులతో అభివృద్ధి పరుచుకొని ఒక కట్టెల షెడ్డు ఏర్పాటు చేసుకున్నాము. నాటి నుండి నాయిబ్రాహ్మణ సంఘం ఇక్కడ గణేష్ ఉత్సవాలు, స్వాతంత్ర దినోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్న క్రమంలో సైలెంట్‌గా ఉన్న వారు గత రెండు రోజుల క్రితం నందునగర్‌కు చెందిన కొంత మహిళలు ఈ స్థలం మా బస్తీది అంటు అంగామ సృష్టిచడంతో పాటు షెడ్డును తొలగించడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట బద్ధంగా ప్రభుత్వం మా సంఘానికి కేటాయించిన స్థలంపై ఇలా చేయడం మంచిది కాదని హెచ్చరించారు. బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ , సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకవెళ్ళి మా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష్యులు జే.చంద్రశేఖర్, కమిటీ సభ్యులు స్వామి, దత్తు, తిరుపతి, యాదగిరి, విజయ్, ప్రకాష్ , ధర్మయ్య, వెంకటేష్ నాయిలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్లోనీ లబ్ధిదారులకు ముషీరాబాద్ మండల్ మరియు హిమాయత్ నగర్ మండల్ మొత్తం136 కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహ, మరియు డివిజన్ ప్రెసిడెంట్లు ఆర్ మోజెస్, కొండ శ్రీధర్ రెడ్డి, బల్ల శ్రీనివాస్ రెడ్డి, ముడారపు రాకేష్ కుమార్, వల్లాల శ్యామ్ యాదవ్, హిమాయత్ నగర్ డిటి ఎమ్ఆర్ఓ రఘు విష్ణు, మండల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ డివిజన్లో గల బీజేఆర్ నగర్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి, కార్యక్రమంలో బస్తీ వాసులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మేజర్ న్యూస్/ హైదరాబాద్

## బాబుల్‌పై పూర్తి తనిఖీని కోరిన టాలెంట్ అన్‌లిమిటెడ్ ఆన్‌లైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : టాలెంట్ అన్లిమిటెడ్ ఆన్లైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (బాబుల్)లో అఫ్లె ఇండియా లిమిటెడ్ మైనారిటీ పెట్టుబడికి సంబంధించి,ఆఫ్లి బబ్లీ పై పూర్తి తనిఖీని కోరింది మరియు దాని కోసం ఢిల్లీ హైకోర్టు ఆర్డర్ను పొందింది. వాటాదారుల ఒప్పందం ప్రకారం బాబుల్పై పూర్తి తనిఖీ హక్కులను అమలు చేయాలని అఫ్లే ఢిల్లీ హైకోర్టులో ఎగ్జిక్యూషన్ పిటిషన్ను కూడా దాఖలు చేశారు. బబ్లీ కట్టుబడి నిరాకరించారు మరియు కోర్టు ఆదేశాలను ధిక్కరించారు.జూలై 2023లో, ఢిల్లీ హైకోర్టు తన ఆర్డర్లో వాటాదారుల ఒప్పందం ప్రకారం అఫెల్ యొక్క తనిఖీ హక్కును సమర్థించింది మరియు తక్షణమే కట్టుబడి ఉండాలని బాబుల్ని కోరింది. కోర్టు ఆదేశాలను పాటించడంలో బాబ్లే విఫలమయ్యాడు మరియు అఫ్లే బాబ్లేకు వ్యతిరేకంగా ఢిల్లీ హైకోర్టులో ధిక్కార పిటిషన్ను కొనసాగిస్తున్నాడు. ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్లో ఆర్బిట్రేషన్లో వివాదాలు పెండింగ్లో ఉన్న సమయంలో, ఆఫ్లి బాధిత హక్కుదారుగా ఉన్న సమయంలో, టెన్సెంట్తో ముఖ్యమైన లావాదేవీలు ఉన్న కొరియన్ లిస్టెడ్ కంపెనీ అయిన క్రాఫ్టన్కు షేర్లను విక్రయించడం ద్వారా బబ్లీ లో తన పెట్టుబడిలో ఎక్కువ భాగం నిష్క్రమించింది. చెనా కింద సమ్మతుల కోసం మా అధీకృత డీలర్ బ్యాంకర్ ద్వారా అవసరమైన డిక్లరేషన్లను అందించడంలో క్రాఫ్టన్ విఫలమైనందున, అక్టోబర్ 2022లో ఒప్పందం యొక్క పొడిగించిన లాంగ్ స్టాప్ తేదీ వరకు, బబ్లీ లో వాటాను పొందేందుకు ఆఫ్లి కి చెల్లింపు చేయడంలో గతంలో విఫలమైంది. ఇన్టిమేషన్ లింక్‌అభివృ ఎద్ధిపై మాట్లాడుతూ, అఫ్లే ఇలా అన్నారు: అనుమానాస్పద కార్యకలాపాలు, విశ్వసనీయ విధుల ఉల్లంఘనలు మరియు ఫైనాన్షియల్ మరియు డేటా లీకేజీలతో సహా రెగ్యులేటరీ సమ్మతి కారణంగా అఫ్లి 18 నెలలకు పైగా బబ్లీ పై తన తనిఖీ హక్కును స్థిరంగా కోరింది. బాబుల్ మేనేజ్మెంట్ (సైఫ్ భాగస్వాములు / ఎలివేషన్ క్యాపిటల్ మద్దతు) బాబుల్ యొక్క అన్ని చట్టవిరుద్ధమైన ప్రవర్తనపై మూత పెట్టాలని కోరుకుంటుంది మరియు వారు అఫ్లి యొక్క ప్రీ-ఎంప్షన్ హక్కులు మరియు తనిఖీ హక్కులను క్రమపద్ధతిలో తొలగించారు. వారు బాగా కనెక్ట్ అయ్యారు మరియు అఫిల్ను తక్కువ బంతులతో కూడిన అన్యాయమైన సెటిల్మెంట్గా మార్చడానికి మరియు నిష్క్రమించడానికి అన్ని మార్గాలను ఉపయోగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా, అఫ్లి బబ్లీ నుండి నిష్క్రమించడానికి సిద్ధంగా ఉంది, అయితే అక్టోబర్ 2022లో అఫ్లి యొక్క బ్యాంక్ ఖాతాకు చెల్లింపు చేయలేదు మరియు ఇంకా కొన్ని ఇతర అనుమానాస్పద లావాదేవీల ద్వారా వాటాదారుగా మారగలిగింది మరియు ఇది బాబుల్ యొక్క ఎగవేతతో సహా బాబుల్ యొక్క కొనసాగుతున్న పేలవమైన పాలన ప్రవర్తనకు మద్దతునిస్తోంది. తనిఖీ కోసం కోర్టు ఆదేశాలు. పేలవమైన పాలన, ఉద్దేశపూర్వక ఉల్లంఘనలు మరియు ఆర్థిక దుష్ప్రవర్తన పట్ల మాకు సహనం లేదు మరియు మేము అన్ని స్థాయిలలో న్యాయాన్ని కొనసాగిస్తున్నాము.

## అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డికి చింతల రవికుమార్ కృతజ్ఞతలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థ లిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిహి ల్స్ కాలనీలో దాదాపు 13 లక్షల రూపాయల తో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, అట్టి సిసి రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వనస్థలిపురం డివిజన్ బీ.ఆర్.ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ తెలిపారు. ఇట్టి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎల్బీ నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీ ర్‌రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోపం పరితపించే అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే దేవిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంతో పాటు వనస్థలిపురం డివిజన్‌లోని కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతామని ఈసందర్భంగా చింతల రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు.. : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ లో రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి మునిసిపల్ ఇంజినర్



అరుణ్, కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, సూపర్వైజర్ సురేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు ప్రదానం



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : వేణుగోపాలాచారి మలయాద్రి సినీ నటుడు గౌతమ్ రాజు బుర్రాసాయి మాధవ్ గాలి వినోద్ కుమార్ బీవీరావు సుందరకాండ శ్రీనివాస్ మాధవరావు దైవజ్ఞ శర్మ గాయకుడు శరత్ చంద్ర అతిధులుగా హాజరయ్యారు. ఇన్సానీయత్ కిద్మత్ సంస్థ 9 రాష్ట్రాల్లో పని చేస్తుంది.సేవ వైద్య విద్య న్యాయ-రత్న పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం రవీంద్ర భారతిలో జరిగింది.షేక్ నబి జిలాని కలీం -సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు

## ఎక్స్‌పీరియన్ ఇండియా గ్రేట్ మిడ్-సైజ్ వర్క్ ప్లేస్ 2024లో ఒకటిగా నిలిచింది



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ డేటా అనలిటిక్స్, నిర్ణయాత్మక సంస్థ అయిన ఎక్స్పీరియన్ ఇండియా, గ్రేట్ ప్లేస్ టు వర్క్ ద్వారా భారతదేశ గ్రేట్ మిడ్-సైజ్ వర్క్ ప్లేస్ 2024: టాప్ 50లో ఒకటిగా గుర్తించబడింది. డైన మిక్, సహకార, ప్రగతిశీల పని వాతావరణాన్ని పెంపొందించడంలో సంస్థ అంకితభావాన్ని ఈ ప్రశంస చాటి చెబు తుంది. ప్రతిభ అభివృ ఎద్ధి, ఉద్యోగుల శ్రేయస్సు అనే మూలస్తంభాలపై చేకూర్పు సంస్కృఎతి పట్ల ఎక్స్పీరియన్ నిబద్ధత రూపుదిద్దుకుంది. సంస్థ అనుసరించే పీపుల్ ఫస్ట్ విధానం ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత నిస్తుంది. సౌకర్యవంతమైన పని ఏర్పాట్లు వ్యక్తిగత, వృఎత్తిపరమైన వృఎద్ధిని సమతుల్యం చేయడంలో సహాయపడ తాయి. కుటుంబ-స్నేహపూర్వక విధానాలు కుటుంబ అవసరాలను తీర్చే స్వేచ్ఛకు వీలు కల్పిస్తాయి. మా పని వాతావరణం ఉద్యోగులు తమ పూర్తి స్థాయిని కార్యాలయానికి తీసుకురావడానికి ప్రోత్సహిస్తుంది. తాము చేసే పని తమకు చెందిందన్న భావాన్ని, మద్దతును ప్రోత్సహిస్తుంది. వైవిధ్యం, సమానత్వం, చేకూర్పు లకు ఎక్స్పీరియన్ ప్రగాఢంగా కట్టుబడి ఉంది. సాంకేతికత మరియు నాయకత్వ పాత్రలలో మహిళలకు సాధికారత కల్పించడంపై దృఎష్టి సారిస్తుంది. ఎక్స్పీరియన్ ఇండియా కంట్రీ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ జైన్ మాట్లాడుతూ, ఎక్స్పీరియన్లో, మా సిబ్బంది మాకు గొప్ప ఆస్తి. ఈ గుర్తింపు వారి అంకితభావం, కృఎషికి దక్కిన గౌరవం అని అన్నారు. మా ఉద్యోగులు వ్యక్తిగతంగా, వృఎత్తిపరంగా అభివృఎద్ధి చెందగల సహాయక మరియు సాధికారత వాతావరణాన్ని అందించడానికి మేం కట్టుబడి ఉన్నాం. నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ, సమానత్వానికి విలువనిచ్చే సంస్కృఎతి ద్వారా మా విజయం ముందుకు తీసుకెళ్లబడుతోంది. ఈ విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, ప్రతి ఉద్యోగి కూడా తన పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి, కంపెనీ విజయానికి దోహదపడే అవకాశం ఉండేలా చేస్తాం. మేం మా సిబ్బంది, వారి అభివృఎద్ధిలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తాం. ప్రతి ఒక్కరూ విలువైన వారిగా, స్ఫూర్తిని పొందే ప్రదేశంగా ఎక్స్పీరియన్గా కొనసాగేలా చూస్తాంఅని మనీష్ అన్నారు.

## చెరువులో అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నందు ఎర్రాకుంట చెరువు కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఆకుల సతీష్ పార్టీ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సర్వే నెంబర్ 134 లో మూడు ఎకరాల్లో విస్తరించిన ఎర్రకుంట చెరువు కలదని అన్నారు. పూర్తి ఆధారాలతో అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమన్నారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోకుంటే ఎర్రకుంట చెరువులో టెంటు వేసి ధర్నా చేయడమే కాకుండా మిగిలిన చెరువు భూమిని పేదలకు ఉంచుతామని హెచ్చరించడం జరిగింది. అవసరాలకు కావలసిన విధంగా నిర్మాణాలు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమికి పెన్సింగ్ వేసి రక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, ఓబీసీ మచ్చ ప్రధాన కార్యదర్శి ముఖేష్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

### జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారుల వెల్లడి

చార్మినార్, మేజర్ న్యూస్: పాతబస్తీ బోనాల ఉత్సవాలపై జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారులు దేవాలయ ప్రతినిధులతో సంయుక్తంగా ఓ సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న బోనాల ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఫలక్నుమా సర్కిల్-10 డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, బహదూర్ వుర తహసీల్దార్ కె.చంద్రశేఖర్లు ఈ సందర్భంగా వెల్లడించారు. త్వరలో జరగనున్న బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ దేవాలయ కమిటీ ప్రతినిధులతో సోమవారం బహదూర్ వుర మండల తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. బహదూర్ వుర, చార్మినార్ వివిధ దేవాలయ కమిటీ ప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృఎష్టికి తీసుకువచ్చారు. పలు అంశాలపై వారితో చర్చించారు. ఈ నందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలుగ కుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా విభాగాల అధికారులతో సమన్వయ చేసి రోడ్లు, వీధి



దీపాలు, కనీస సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సమస్యలను జీహెచ్ఎంసీ, దేవాదాయ శాఖ అధికారుల దృఎష్టికి తీసుకెళ్లి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించడానికి కృఎషి చేస్తామన్నారు. స్థానిక ఆలయాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడండి

## కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ





కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములకు రక్షణ కరువవుంతుందని, ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారని కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ కోరారు. సోమవారం భగత్ సింగ్ నగర్ సీనియర్ నాయకులతో కలిసి గాజులరామారం జిహెచ్ఎంసి కార్యాలయంలో కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ ధర్నా చేసారు. తక్షణమే పనులను నిలిపివేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ లో గల సర్వే నెంబర్ 155 ప్రభుత్వ స్థలములో గతంలో సర్వే చేసిన ప్రకారం 3500 గజాలు దాని ప్రకారం 26 లక్షలు నిధులు మంజూరు చేయించాము కానీ ఇప్పుడు 1200 గజాలు తక్కువ చేసి కాంపౌండ్ వాల్ కడుతున్నారు. ఏ ప్రకారం కడుతున్నారని డిప్యూటీ కమిషనర్ ని ప్రశ్నించగా.. దానికి వారు స్కేచ్ మాప్ చూపించారు కాని దానిలో ఎలాంటి కొలతలు లేవు, రెవెన్యూ వారి స్టాంప్ లేవు కానీ మీరు ఎలా కడుతున్నారని అడిగినట్లు తెలిపారు. 2018 లో సర్వే చేసినప్పుడు 3500 గజాలు వుంది కానీ ఇప్పుడు సర్వే ఎలా మారింది. కానీ ఇప్పుడు ఎందుకు మారుతుంది. ఈ స్థలాన్ని స్కూల్ గాని హాస్పిటల్ కు గాని కేటాయించాలని, ఎట్టి పరిస్థితిలో ఆ స్థలాన్ని కాపాడుతామని అన్నారు

## అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇటీవల కురుస్తున్న వర్షాల మూలంగా తలెత్తుతున్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. వర్షాల కారణంగా ఉత్పన్నమవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు సోమవారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జలమండలి జిఎం, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్, ప్రశాంతినగర్, ఎఫ్‌సిఐ కాలనీ, జహంగీర్‌నగర్ కాలనీలలో సిసి రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటితో పాటు కాలనీలలో పొంగుతున్న డ్రైనేజీలను పరిశీలించారు. వెంకటరమణ కాలనీలో పొంగుతున్న డ్రైనేజీని పరిశీలించారు. కాలనీలో ఉత్పన్నమవుతున్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ అధికారులకు తెలిపారు.

## మంగళం గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్యాకేజింగ్ యూనిట్ కొనుగోలుకు ఒప్పందం

mangalam
Trusted Services Since 1942

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆముదం, మస్టర్డ్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్ మరియు వాటి ఉత్పన్నాల యొక్క ప్రముఖ ప్రాసెసర్ అయిన మంగళం గ్లోబల్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్, శ్రీ గురుకృపా నుండి ప్లాంట్ మెషినరీ మరియు భవనాలను కొనుగోలు చేయడానికి జూన్ 18, 2024న ఒప్పందం కుదుర్చుకుంది. గుజరాత్లోని జోటానా, మెహసానా వద్ద 19833 చదరపు గజాల విస్తీర్ణంలో చమురు మరియు ఆహారాలు మరియు భూములు. పేర్కొన్న ఆస్తుల కొనుగోలు, అనగా. రూ 10.87 కోట్లు – సుమారుగా సామర్థ్యం కలిగిన ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్యాకింగ్ యూనిట్. రోజుకు 200 మెట్రిక్ టన్నులు, రోజుకు 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆయిల్ సీడ్ క్రషింగ్ ప్లాంట్. మెహ్సానా ప్లాంట్ను కొనుగోలు చేయడం వల్ల సంపాదన పెరుగుతుందనీ, అంతే కాకుండా అదే వాల్యూమ్లను పెంచుతుందనీ మరియు మార్జిన్లను మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. మంగళం గ్లోబల్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్ గుజరాత్ మరియు రాజస్థాన్ల నుండి గ్రూప్ మంగళం యొక్క వ్యవసాయ సులువుగా ఉంది, ఆముదం, ఆవాల నూనె, సోయాబీన్ నూనె మరియు వాటి ఉత్పన్నాలు, అలాగే గోధుమలు, బియ్యం మరియు పత్తి జిన్నింగ్లను ఉత్పత్తి చేస్తుంది. కంపెనీకి చమురు తయారీ సౌకర్యాలు మరియు ధాన్యం ప్రాసెసింగ్ రాజస్థాన్లోని బుండి, గుజరాత్లోని బావ్లా కపద్వాంజ్లో ఉన్నాయి, ఇవి ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు నూనెలను సరఫరా చేస్తాయి. ఆయిల్ ప్రాసెసింగ్ ప్లాంట్లను వ్యూహాత్మకంగా కొనుగోలు చేయడం ద్వారా వెనుకబడిన ఇంటిగ్రేటింగ్ కారణంగా కంపెనీ అమ్మకాలు మరియు లాభాల మార్జిన్ గత రెండు సంవత్సరాలలో గణనీయమైన మెరుగుదలను చవిచూసింది.

## అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా ఎస్‌పీ గ్లోబల్ ఇండియా

హైదరాబాద్, మేజర్ న్యూస్; గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం.. ఎస్‌పీ గ్లోబల్ ఇండియా 2024లో పని చేయడానికి భారతదేశపు వంద అత్యుత్తమ కంపెనీలలో 47వ స్థానంలో నిలిచింది. ఈ అచీవ్‌మెంట్ కంపెనీ టాప్ 100లో నాలుగో సంవత్సరం, దేశంలోని ప్రముఖ కంపెనీలలో టాప్ 50లో వరుసగా రెండో సంవత్సరంగా ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా ఎస్‌పీ గ్లోబల్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, నీలం పటేల్ మాట్లాడుతూ 2024లో పని చేయడానికి భారతదేశపు అగ్రశ్రేణి కంపెనీలలో ఒకటిగా ర్యాంక్ పొందడం సంతోషంగా ఉందన్నారు. టాప్ 50లో ఈ గౌరవప్రదమైన గుర్తింపు ఒక నిదర్శనమన్నారు. 'పీపుల్ ఫస్ట్' ఫిలాసఫీ దాని ప్రజల శ్రేయస్సు, అభివృద్ధిని నిర్ధారిస్తూ, శ్రద్ధ, సానుభూతితో ప్రజలను నడిపించడంపై బలమైన దృష్టిని కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా భారతదేశం, ఏపీఏసీ,ఎస్‌పీ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్, ప్రాంతీయ పీపుల్ లీడ్ తనూజ్ గుప్తా మాట్లాడుతూ ఎస్‌పీ గ్లోబల్లో గ్రేట్ ప్లేస్ టు వర్క్ నుంచి వరుసగా నాలుగో సంవత్సరం ఈ గుర్తింపును పొందడం గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ గుర్తింపు మా మిషన్‌పై దృష్టి కేంద్రీకరించడానికి ప్రజల శ్రేయస్సు, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పని చేయడానికి భారతదేశపు అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు మమ్మల్ని ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. ఎస్‌పీ గ్లోబల్ ఇండియా అహ్మదాబాద్, హైదరాబాద్, గురుగ్రామ్, బెంగళూరు, ముంబయి, నోయిడా, ఇండోర్‌లలో 14,000 మంది వ్యక్తులను కలిగి ఉందని తెలిపారు.

## వికాస్ లైఫ్‌కేర్ లిమిటెడ్ కొనుగోలు కోసం కన్సార్టియం యొక్క ప్లాన్ సపోర్ట్ అగ్రిమెంట్

VIKAS LIFECARE LIMITED

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్ ఈ . బి.ఎక్స్ ఈక్విటీ 100% కొనుగోలు కోసం స్టాకింగ్ హార్స్ బిడ్డర్గా వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్తో సహా ది కన్సార్టియం సమర్పించిన ప్లాన్ సపోర్ట్ అగ్రిమెంట్ను ప్రకటించింది. ), ఈ .బి.ఎక్స్ యొక్క స్వతంత్ర డైరెక్టర్లచే ఆమోదించబడింది. ఐఎన్ సి. కన్సార్టియం ఎరాయా లైఫ్స్పేస్ లిమిటెడ్ నేతృత్వంలో ఉంది. స్టాకింగ్ హార్స్ ప్లాన్ సపోర్ట్ అగ్రిమెంట్కు అనుగుణంగా, ప్రక్రియను కొనసాగించడానికి అవసరమైన 5% నగదు డిపాజిట్ను కూడా కన్సార్టియం పంపింది. ఈ.బి.ఎక్స్ యొక్క బిడ్డర్లు మరియు ప్రధాన వాటాదారుల మధ్య చర్చలు జరిపిన పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక ద్వారా సముపార్జన అమలు చేయబడుతుంది. అధ్యాయం 11 నిబంధనల ప్రకారం ఇంక్. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దివాలా కోడ్ యొక్క నిబంధనలకు అనుగుణంగా ప్లాన్ దివాలా కోర్టు ఆమోదానికి లోబడి ఉంటుంది.

## ఇంటర్ ఫలితాల్లో విజయ దుధుంబి మోగించిన మాస్టర్ విద్యార్థులు






జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన ఇంటర్ అడ్వాన్స్ డ్ పరీక్షల్లో యూసఫ్ గూడ చెక్ పోస్ట్ సమీపం లో ఉన్న మాస్టర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో అన్ని విభాగాల్లో తమ సత్తా చాటారు. ఎంపీసీ లో సయ్యద్ షాలిమా 467, వై.రోజిమేరి 466, డి.సతిష్ రెడ్డి 465, కె.రాజు 465, మాస్కన్ బేగం 464 మార్కులు సాధించగా బైపీసీ లో మహ్మద్ అబ్దుల్ రహీం 437, సిహెచ్ భవ్య 428, ఎంఈసి లో షహీన్ బేగం 494,శ్రావ్య యాదవ్, దుర్గా భవానీ 493, బిఆర్ నూతన్ 492, సిఈసి లో రిషి 493, ఎన్.నిశ్రవత, సమ్రిన్ బేగం, అబ్బా బేగం 492, షాజీయ కటన్ 491 మార్కులతో విజయ దుధుంబి మోగించారు.కళాశాల డైరెక్టర్ విద్యార్థులకు సన్మానం చేశారు. తమ కళాశాలలో గత 11 ఏళ్లనుంచి మాస్యర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.

## జూన్ 26న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలువు ఇచ్చిన ఏబీవీపీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం చేయాలని ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ రెగోడ్ నగేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలువు మేరకు జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్ పిలువునివ్వడం జరిగిందని, అన్ని పాఠశాలల యజమాన్యాలు బందులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్నటువంటి అక్రమ ఫీజుల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుందాం అంటే విద్యార్థులకు మౌలిక వసతులు లేవన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు.

## సన్మానం



పౌర గ్రంథాలయాల సంచాలకులుగా అదనపు బా ధ్యతలు తీసుకున్న సందర్భంగా సిటీ సెంట్రల్ లైబ్రరీ లో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది ఆత్మీయంగా సత్కరించారు.
**:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## పురస్కారం



ప్రముఖ కవయిత్రి రావూరి వనజకు ప్రమీలా శక్తి పీఠం విశిష్ట సాహితీ పురస్కారాన్ని సంస్థ వ్యవస్థాపకులు ప్రొ. మసన చెన్నప్ప ప్రధానం చేశారు.:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సంక్షేమ సంఘాల ఐకమత్యంతోనే కాలనీల అభివృద్ధి



కొంపల్లి మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాలె కాలనీల అభివృద్ధికి వారధులని, ఐకమత్యంతో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద సభ్యులకు పిలువునిచ్చారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో భాగ్య లక్ష్మి కాలనీ

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి, కాలని వాసులు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులందరు ఐకమత్యంగా ఉంటూ కాలని అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని, ఎటువంటి సమస్యలున్నా తన దృాఎష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.రాములు యాదవ్, బుచ్చి రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి, గంగాధర్, బాలాచారి, మహేష్, రఘు, రాజు, రంగా రావు, కుంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రెగ్యులేషన్‌లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిజిపి రవి గుప్తా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్‌లు,ఎస్.ఎస్.ఎస్.(నేషనల్ సర్వీస్ స్కీమ్) కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర డి.జి.పి. రవి గుప్తా బంజారహిల్స్ రోడ్ నెం.12లోని ఐ.సి.సి.సి. ఐదవ అంతస్తులోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్స్ మొదటి బ్యాచ్‌ను లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరె డ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్రా వెంకటేశం,అదనపు సి.పి. ట్రాఫిక్ పి. విశ్వప్రసాద్,ట్రాఫిక్ డి.సి.పి.-3 ఎన్. వేంకటేశ్వర్లు,ట్రాఫిక్-2 డి.సి.పి. ఎన్.ఆశోక్‌కుమార్, ప్రొ. సుధారాణి,ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్,నగర ట్రాఫిక్ అధికారులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ వి.జగదీశ్వర్‌గౌడ్‌కు జన్మదినోత్సవ వేడుకల శుభాకాంక్షలు

## తెలిపిన మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్‌పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌ఛార్జీ వి. జగదీశ్వర్‌గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు డి. సురేష్ నాయక్, కన్‌టెస్ట్‌డ్ కార్పొరేటర్ డి. నగేష్‌తోపాటుఉ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు షకీల్,ప్రేమ్‌కుమార్, ఆర్.సురేష్‌లు పాల్గొని ప్రత్యేకంగా వి. జగదీశ్వర్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, కేక్‌ను తినిపించి,ప్రత్యేకంగా జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ప్రజా నాయకుడు,పేదల పాలిట పెన్నిధి,ఆపద్భం, దువుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మా అన్న వి. జగదీశ్వర్‌గౌడ్‌గారు ప్రతినిత్యం ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆశించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఏస్టీ సెల్ చైర్మన్,మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవావత్ సురేష్ నాయక్ తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్.. ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ తో సోమవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలాల చుట్టూ ఫెన్సింగ్, వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న రోడ్ల సాంక్షన్ వంటి సమస్యల గురించి ఏఈ తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగము ఏఈ కీర్తి,, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి లక్ష్మీ నారాయణ ప్రారంభించిన డిఆర్‌టి అడ్వకేట్స్ అసోసియేషన్ లైబ్రరీ

హైదరాబాద్ : డిఆర్టి (డెబిట్స్ రికవరీ ట్రిబ్యునల్) అడ్వకేట్స్ అసోసియేషన్ లైబ్రరీని తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మి నారాయణ అలిశెట్టి ప్రారంభించారు. డిఆర్టి -1 ప్రిసైడింగ్ అధికారి గుమ్మడి గోపీచంద్, డిఆర్టి -2 ప్రిసైడింగ్ అధికారి రామేశ్వర్ గంగారామ్ కోతె సమక్షంలో సోమవారం కి.శే అనిల్ కుమార్ మెమోరియల్ లైబ్రరీ, లేడీ అడ్వకేట్స్ రూమ్ను హైకోర్టు జడ్జి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మి నారాయణ అలిశెట్టి ప్రసంగించారు. లాయర్లకు లైబ్రరీ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. జూనియర్ లాయర్లకు లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం డిఆర్టి -1 ప్రిసైడింగ్ అధికారి గుమ్మడి గోపీచంద్, డిఆర్టి-2 ప్రిసైడింగ్ అధికారి రామేశ్వర్ గంగారామ్ కోతె, అసోసియే షన్ ప్రెసిడెంట్ జికె దేశ్పాండే తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ జికె దేశ్పాండే, వైస్ ప్రెసిడెంట్ ఎన్ వి సుబ్బరాజు, జనరల్ సెక్రటరీ డి. రాఘవులు, జాయింట్ సెక్రెటరి కె. కల్యాణ్ చక్రవర్తి, ట్రెజరర్ అదిరన్ కిరణ్ రాజ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సిహెచ్ కిషోర్, లైబ్రేరియన్ టి రణ్ధీర్ సింగ్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ (మేల్) ఎ. నరేష్, జె. నరేంద్ర కుమార్, శ్రవణ్ కుమార్ రాగి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ (ఫిమేల్) జి పుష్కల, పి రాజేశ్వరి, పలువురు సీనియర్, జూనియర్ లాయర్లు పాల్గొన్నారు.



# కీర్తిలాల్ జ్యుయలర్స్‌కు ప్రతిష్ఠాత్మక టీమ్ మార్క్స్ మెన్ పురస్కారం




హైదరాబాద్ , మేజర్‌న్యూస్: 2024-25 సంవత్సరంనకు అత్యంత ప్రాధాన్యమైన వర్క్‌ప్లేస్'లలో ఒకటిగా కీర్తిలాల్ కాళిదాస్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని అవార్డుకు ఎంపిక చేసారు. ఇటీవల డిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో సంస్థ సహ-వ్యవస్థాపకులు రాజేష్ ఖుబ్ చాందిని, సహ-వ్యస్తాపకులు శరద్ గుప్తా తో కలసి మాజీ పార్లమెంట్ సభ్యులు జయప్రద చేతుల మీదుగా కీర్తిలాల్స్ రిటైల్ సేల్స్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ ముత్తుకుమార్‌కు ఈ పురస్కారమును ప్రదానం చేశారు.కీర్తిలాల్ జ్యుయలర్స్ వారికి ఈ పురస్కారం టీమ్ మార్క్స్ మెన్ ఎంప్లాయి సెంట్రిసిటి, సంస్థాగత ప్రయోజనాలు, ఇంట్రాప్రేనీరియల్ పర్యావరణ వ్యవస్థ, పని పట్ల నమ్రత, వైవిధ్యత సమానత్వం, వృద్ధి, రివార్డులు , సామాజిక సమన్వయము వంటి అంశాలు ప్రామాణికతగా నిర్వహించిన సమగ్ర పరిశోధన ప్రేరణతో అవార్డుకు ఎంపిక చేసారు.

# బల్దియా అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః వర్షాకాలం ప్రారంభం అయిన నేపథ్యంలో చిన్నపాటి వర్షాలకు కార్వాన్ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు వర్షపునీటితో నిండిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఏదుర్కొంటున్న నేపత్యంలో నియోజకవర్గంలో పెండింగ్‌లోనున్న సమస్యలపై బల్దియా అధికారులతో స్థానిక ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా తన కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ పెండింగ్ అభివృద్ధి పనులపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ కార్పొరేటర్లు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూముల అన్యాక్రాంతంపై హై కోర్ట్ జడ్జితో విచారణ జరిపించాలి

**- సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా డిమాండ్ - తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఆర్. శంకర్ నాయక్ ఎన్నిక -విజయవంతంగా జరిగిన తెలంగాణ సర్వోదయ మండలి 3వ రాష్ట్ర మహాసభ**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో వందల కోట్ల విలువైన భూదాన్ భూముల అన్యాక్రాంతంపై హై కోర్ట్ జడ్జి తో విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా డిమాండ్ చేసారు. పేదలకు చెందవలసిన భూదాన భూములను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అయన అన్నారు. తెలంగాణ సర్వోదయ మండలి 3 వ రాష్ట్ర మహాసభ బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్, సురవరం ప్రతాప్ రెడ్డి హాల్ లో రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఈ మహాసభ కు సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా, అఖిల భారత సర్వ సేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్, దక్షణ భారత సమన్వయకర్త మోటూరి కృష్ణ ప్రసాద్ ప్రత్యేక అతిథులతోపాటు మండలి రాష్ట్ర నేతలు గిరి ప్రసాద్, మునీరుద్దీన్, షేక్ మహమూద్, యాదమ్మ, ఫైమీద వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్బంగా సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ ... భూమిలేని పేదలకు భూములు పంపిణి చేసేందుకు స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య వినోబా భావే భూస్వాముల నుండి సేకరించిన వేలాది భూములు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కబ్జాకు గురైయ్యాయని ఆవేదన చెందారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బరితెగించి ఏకంగా భూదాన భూములను ప్రైవేట్ పరిశ్రమలకు కేటాయించిందని ఆరోపించారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్షమే స్పందించి భూదాన యజ్ఞ బోర్డు ను పునరుద్ధరించి, కబ్జాలకు గురైన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకొవాలని కోరారు. వీటిని భూమిలేని పేదలకు పంపిణి చేయాలనీ సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. షేక్ హుస్సేన్ మాట్లాడుతూ.. సర్వోదయ ఉద్యమం మరియు గ్రామ స్వరాజ్యం లో భాగంగా 1951లో గాంధేయవాది ఆచార్య వినోబా భావే తెలంగాణ లోని నల్గొండ జిల్లా పోచంపల్లి గ్రామంలో భూదాన్ ఉద్యమం ప్రారంభించి సంపన్న భూస్వాములను తమ భూమిలో కొంత శాతాన్ని భూమిలేని ప్రజలకు స్వచ్ఛందంగా ఇచ్చేలా ఒప్పించి ఆ భూములను పేదలకు పంపిణి చేసారని గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకా మిగిలిన వేలాది ఎకరాల భూదాన భూములను పేదలకు పంపిణి చేయడానికి అఖిల భారత సర్వోదయ మండలి సిఫార్సు చేసిన వ్యక్తులతో రాష్ట్ర ప్రభుత్వం భూదాన యజ్ఞ బోర్డు ఏర్పాటు చేయాలనీ కోరారు. మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... భూదాన్ భూమికి సంబంధించిన అతిపెద్ద కుంభకోణం తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని, ఈ కుంభకోణానికి భూదాన యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి కారణమని చెప్పారు. పేదలకు చెందవలసిన భూదాన భూములను ప్రైవేట్ వ్యక్తులకు హోల్ సేల్ గా విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ఆరోపించారు. గున్న రాజేందర్ రెడ్డి అక్రమాలపై సిబిఐ చే విచారణ జరిపించి, కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ... హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో ఉన్న కోట్ల రూపాయల విలువైన భూదాన భూములను గున్న రాజేందర్ రెడ్డి నకిలీ పత్రాలు సృష్టించి బడాబాబులకు అమ్ముకొని కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించాడని తెలిపారు. రాజేందర్ రెడ్డి భూదాన భూ ఆక్రమాల్పై సామాన్య ప్రజలు గత ప్రభుత్వాలకు ఫిర్యాదులు పట్టించుకోలేదని అయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూదాన భూబకాసురులపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేసి, కబ్జాలకు గురైన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకొవాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మిగిలి ఉన్న 1,43,349 ఎకరాలు భూదాన భూములను పేదలకు పంపిణీ చేయాలనీ ఆర్. శంకర్ నాయక్ విజ్ఞప్తి చేసారు. ఈ మహాసభ ఆర్. శంకర్ నాయక్ ను తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. భూదాన భూముల సమస్యల పరిష్కరానికి, భూదాన యజ్ఞ బోర్డు తక్షణ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని కలసి వినతి పత్రం సమర్పించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని ఈ మహాసభ తీర్మానం చేసింది.

# అనూహ్యా రెడ్డికి 'సేవారత్న-2024' అవార్డు

- కొన్ని సం.లుగా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు
- డా.జి.అనూహ్యా సేవల్ని గుర్తించిన యూకే పార్లమెంట్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : నగరానికి చెందిన కోవిధ సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు, కళాబంధు డాక్టర్ జి.అనూహ్యా రెడ్డికి అరుదైన అవార్డు లభించింది. సేవారంగంలో విశేషమైన సేవలందించినందుకు గాను యూకే పార్లమెంట్ ఆమెను '2024 సేవారత్న' (జ్యూవెల్ ఆఫ్ సర్వీసు)అవార్డుతో సత్కరించింది. గతంలో ప్రతిష్టాత్మకమైన 'ప్రైడ్ ఆఫ్ ఇండియా', 'సేవా సామాగ్రి', 'సేవా కౌముధి', 'సేవా భూషణ్' వంటి అవార్డులను సైతం అనూహ్యా రెడ్డి అందుకున్నారు. సోమవారం లండన్ పార్లమెంట్ వేదికగా హౌజ్ ఆఫ్ లార్డ్‌లో వరల్డ్‌కప్ క్రికెట్ కౌన్సిల్(డబ్ల్యూసీసీ) యూకే చైర్మన్ డాక్టర్ హరి ఓమ్‌త్యాగి, లండన్ మాజీ ఎంపీ పాల్ స్కలీలు, పార్లమెంట్ బృందం అనుహ్యా రెడ్డికి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా అనూహ్యా రెడ్డి మాట్లాడుతూ... ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా సేవలు అందించినందుకు తనకు ఈ గుర్తింపు దక్కిందన్నారు. 2014 నుంచి 'కోవిద సహృదయ ఫౌండేషన్' తాను ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించడం వలనే ఈ అవార్డుకు అర్హత లభించిందన్నారు. ఎంజీఎల్ అడ్వైర్టైజ్మెంట్ జ్యూరీ మెంబర్స్ గగ్నీత్ కోర్, నితేష్ అరోరాలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ అవార్డు అందుకునేలా సహకరించిన ప్రజలకు, ఫౌండేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ అవార్డు వారికే అంకితం అంటూ అనూహ్యా రెడ్డి తెలిపారు.

# కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా విజయ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని ఎమ్మెల్యే గాంధీ గారిని వినతి పత్రం ద్వారా కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ విజయ నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. విజయ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విజయ నగర్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ , కార్యదర్శి స్వరూప, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు , ఉపాధ్యక్షులు మురలి కృష్ణ , కోశాధికారి శ్రీనివాసరావు , రఘుపతి రావు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ 18 వ వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి

**కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి లోని 18 వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కా రానికి దశల వారిగా పరిష్కారం చూపు తామని కార్పోరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీ, ఫార్చ్యూన్ మెడోస్ కాలనీలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అం దుబాటులో ఉండి సమస్యలను పరిస్కరిస్తున్నట్లు వెల్లడించారు. చే పడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలకు పెద్ద పీఠ వేస్తున్నామన్నారు. ప్రజలకు నాణ్యమైన అభివృద్ధిని అందించడమే తమ లక్ష్యమన్నారు. అధికారులందరినీ సమన్వయం చేసుకొని పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖలో పదోన్నతి ప్రక్రియకు సహకరించిన ముజీబ్‌హుస్సేనీని సత్కరించిన స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంపట్ల టి.ఎన్.జి.ఓ.యూనియన్ స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్,కోశాధికారి ఎస్.డి. ప్రేమ్‌కుమార్,కార్యవర్గం ప్రతినిధులు ప్రత్యేకంగా సోమవారం టి.ఎన్.జి.ఓ.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీనికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వేణుగోపాల్‌కు పదోన్నతులు కల్పించే ప్రక్రియకు ఎంతో సహకరించినందుకు యూనిట్ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీని ఘనంగా సత్కరించారు.



అదేవిధంగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణికికూడ వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చారి, అస్టిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,సభ్యులు ముజాహిద్, కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,టి.ఎన్.జి.ఓ.జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,కోశాధికారి జె. బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్, ఖాలేద్, వైదిక్, శంకర్,శ్రీధర్, ముఖీద్, జాంగీర్,వహీద్, మాజీ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు ప్రీ స్కూల్‌పై అవగాహన

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 24) ఃఅంగన్‌వాడీ పిల్లల ఆలోచనలు, మేథోశక్తిని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో శోభరాణి అన్నారు. ఐసీడీఎస్ చేవెళ్ల ప్రాజెక్ట్ 10సెక్టార్లలోని 35మంది అంగన్‌వాడీ టీచర్లకు సోమవారం చేవెళ్ల బాలుర పాఠశాలలో రివైజ్డ్ ప్రీ స్కూల్ కర్రికులంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రీ స్కూల్ ఉద్దేశ్యం పిల్లల అభివృద్ధి, పెరుగుదల సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నాలుగేళ్ల చిన్నారులు ఉంటారని, మెదడు ఎదుగుదల ఉన్నందున ఆటలు, పాటల రూపంలో అక్షరాలను గుర్తించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణలో నేర్పిన అంశాలను పిల్లలపై శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీలక్ష్మి, సునీత, రవిత, నాగమణి, రమాదేవి, శకుంతల, సృజన, అనురాధ, పారిజాత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.